# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 66 పేజీలు - 6 బుధవారం 29 జనవరి 2025


## తిరుపతన్నకు విముక్తి
### బెయిల్‌పై జైలు నుంచి విడుదల



**తొలి అక్షరం/హైదరాబాద్,చిలుకూరు,జనవరి28:** ఫోన్ల ట్యాపిం గ్ కేసులో 10 నెలల నుంచి రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్న ఎస్ఐబీ అదనపు ఎస్పీ తిరుపతన్నకు జైలు నుంచి విముక్తి లభించింది. తిరుపతన్నకు సోమవారం సుప్రీంకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేయడంతో మంగళవారం ఆయన కింది కోర్టులో జమానత్‌లను సమర్పించారు. తిరుపతన్న తరఫున ఆయన న్యాయవాది లక్ష చొప్పున ఇద్దరి పూచీకత్తులను 14వ అదనపు చీఫ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు సమర్పించడంతోపాటు నిందితుడి పాస్‌పోర్టును కోర్టుకు స్వాధీనం చేశారు. తిరుపతన్న చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు.



- ఎక్స్‌పీరియం పార్క్‌ను ప్రారంభించిన రేవంత్ రెడ్డి
- 150 ఎకరాల్లో సుమారు 25వేల జాతులకు చెందిన మొక్కలు
- హాజరైన మెగాస్టార్ చిరంజీవి

# టెంపుల్, ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్,చిలుకూరు,జనవరి28:** శంకర్‌పల్లి మండలం, ప్రొద్దుటూరులో ప్రపంచంలోనే అతిపెద్ద ఫ్రెండ్లీ పార్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, పలువురు నేతలు, ముఖ్య అధికారులు పాల్గొన్నారు. ప్రకృతి ప్రేమికుల కోసం నగర శివార్లలో నిర్మించిన అతిపెద్ద ఎకో ఫ్రెండ్లీ 'ఎక్స్ పీరియం' పార్క్‌ను ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయిలో రామ్‌దేవ్‌రావు 150 ఎకరాలలో ఏర్పాటు చేసిన పార్కులో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 25 వేల జాతులకు సంబంధించిన మొక్కలు ఉన్నాయి. అర్జెంటీనా, ఉరుగ్వే, మెక్సికో, సౌత్ అమెరికా, స్పెయిన్, ఇటలీ, న్యూగినియా, ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాల నుంచి అరుదైన మొక్కలు, చెట్లు, రకరకాల స్టోన్స్, అందమైన శిలలు సేకరించి గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. దీని కోసం సుమారు

వివరాలు 2లో

## ఫిబ్రవరిలో అమెరికాకు ప్రధాని మోదీ.. వెల్లడించిన ట్రంప్




## అలెరియా ఏఐతో పన్నుల రాబడి పెరుగుదల: మంత్రి శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,28:** రాష్ట్ర ప్రభుత్వ పన్నుల వసూలు, ఇతర రాబడి మార్గాల్లో ఆదాయం నష్టపోకుండా చూసే 'అలెరియా ఏఐ' టెక్నాలజీ పనితీరు ఆసక్తి కరంగా ఉందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం

వివరాలు 2లో

## నేడు ఇస్రో 'సెంచరీ' ప్రయోగం




## అవినీతి రహిత పాలన
# పేరుతో బురిడీ

- కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం
- ఎన్నికల ప్రచారంలో విరుచుకుపడ్డ రాహుల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జనవరి 28 :** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీలోని ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. అధికారంలోని ఆమ్ ఆద్మీ పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించారు. అవినీతిరహిత పాలన పేరుతో బురిడీ కొట్టించారని, కేజ్రీవాల్ అద్దాల మేడలో నివాసం ఉంటున్నారని, ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ విరుచుకుపడ్డారు. రాహుల్‌'కేజ్రీవాల్ తనకు తోచిన విషయాన్ని మాట్లాడుతూ ఉంటారు. మొదట్లో ఢిల్లీలో అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పారు. దేశ రాజధానిలో మార్పులు చూపిస్తానని అన్నారు. కానీ, పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు మాత్రం కనిపించకుండా పోతారు. ఢిల్లీలో హింస జరిగే సమయంలో మాయం అయ్యారు. ఆయనకు కొత్తలో చిన్న కారు మాత్రమే ఉండేది. కానీ, తర్వాత శీష్ మహల్‌లో (అద్దాల మేడ) నివసించారు' అంటూ ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఎన్నికల బహిరంగ సభలో పాల్గొన్న రాహుల్

వివరాలు 2లో



## సీఎం రేవంత్‌రెడ్డికి పాలన
# చాతనైతలేదు

- అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- నల్లగొండ రైతు ధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్

**తొలి అక్షరం/నల్గొండ,జనవరి28:** సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చాతకావడం లేదని, మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో అన్ని విధాలుగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నల్లగొండ జిల్లాలో రైతు ధర్నాలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పాలకులపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులు గొడ్డు కారంతో అన్నం తినాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఐటీ టవర్ కళ తప్పిందని విమర్శించారు.

వివరాలు 2లో

## థియేటర్లకు
# హైకోర్టు షాక్

- 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్
- ఉదయం 11 తరవాత..రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి







## అమీన్‌పూర్‌లో రంగంలోకి
# బుల్డోజర్లు

- ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

## బీసీ రిజర్వేషన్ 42శాతం పెంచిన తరువాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలి : ఆర్.కృష్ణయ్య

## టెంపుల్, ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

రూ. 150 కోట్లు ఖర్చు చేశారు. ఒక్కో శిల్పానికి రూ. 5 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చు చేశారు. 1,500 మంది కూర్చునేలా ఇండియాలోనే అతిపెద్ద హంపీ థియేటర్‌ను ఏర్పాటు చేశారు. 30 అడుగుల ఎత్తులో 20 స్టెయిన్ లెస్ స్టీల్ శిల్పాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. 50 కోట్లతో 12 ఎకరాలలో మ్యాన్‌మేడ్ బీచ్ ఏర్పా టు చేశారు. 40 గదులు, 20 కాటేజీలతో సుందరమైన సహజ రిసార్టు ద్వీపంగా తీర్చిదిద్దారు. పీవెడ్డింగ్, పోస్టు వెడ్డింగ్, ఫొటో షూట్‌లకు ఎక్స్‌పీరియంను రామ్‌దేవ్‌రావు ఎంతో శ్రమకోర్చి ఏర్పాటు చేశారు. దేశానికి గర్వకారణంగా, రాష్ట్ర ప్రతిష్టకు చిహ్నంగా ,హైదరాబాద్‌కుఐకానిక్‌గా ఎక్స్‌పీరియం ఉంటుందన్నారు.

## అవినీతి రహిత పాలన పేరుతో బురిడీ

(మొదటి పేజీ తరువాయి)

గాంధీ విరుచుకుపడ్డారు. 'అవినీతి రహిత రాజకీయాలు చేస్తానని చెప్పి.. దిల్లీలో భారీ కుంభకోణమే చేశారు. కుంభకోణానికి కేజీవ్రాల్ రూపకల్పన చేశారు. కాబట్టి వాస్తవం బయటకి వచ్చింది. ఆప్ నేత మనీశ్ సిసోదియా జైలు జీవితం గడిపారు. ప్రస్తుతం తమ పదవుల నుంచి తప్పుకున్నారు. పదవిలో ఉన్నప్పుడు ఆయన నివసించిన శీష్ మహల్‌ను మీరూ చూశారు. కేజీవ్రాల్ అత్యంత విలాసవంతమైన అద్దాల మేడలో నివాసం ఉన్నారు. ఇప్పుడు నిజాలు బయటపడ్డాయి. వారి రాజకీయాలు అందరికీ అర్థమయ్యాయి' అని అన్నారు. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. అధికారంలోని ఆప్‌ను గద్దె దింపేందుకు ప్రతిపక్షాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కొంతకాలంగా 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ) అంటూ భాజపా విమర్శిస్తోంది. ఈ క్రమంలోనే శీష్ మహల్ గురించి ప్రస్తావిస్తూ రాహుల్ ఆప్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. దిల్లీలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి.

## అలెరియా ఏఐతో పన్నుల రాబడి పెరుగుదల: మంత్రి శ్రీధర్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయంలోని తన కార్యాలయంలో ఇచ్చిన ప్రెజెంటేషన్ ను ఆయన తిలకించారు. ఆఫ్ లైన్ లో పనిచేసే ఈ టూల్ ను ప్రభుత్వ విభాగాలకు సంధానిస్తే రాబడిలో నష్టపోతున్న 30 శాతాన్ని తిరిగి పొందవచ్చని సంస్థ ప్రతినిధులు ఆయనకు వివరించారు. వివిధ పథకాల్లో లబ్దిదారుల ఎంపికలో అర్హులు మాత్రమే ప్రయోజనం పొందేలా అలెరియా ఏఐ సహాయ పడుతుందని వారు వెల్లడించారు. ఫ్రాన్స్, యుఏఇ దేశాల్లో ప్రధాన కార్యాలయాలు ఉన్న ఈ టెక్నాలజీ సంస్థ పరిజ్ఞానాన్ని దేశంలో మార్కెట్ చేసేందుకు ఐబీటీ ఇన్నోవేషన్స్, ఇన్నోలాజిక్ టెక్నాలజీస్ అనుమతి పొందాయి. మంత్రి శ్రీధర్ బాబును కలిసిన వారిలో ఐబీటీ సిఇఓ మన్సూర్ అలీ ఖాన్, అలెరియా సిఇఓ ఎరిక్ లియాండ్రీ, ఇన్నోలాజిక్ సిఇఓ శివ దొండపాటి ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి పాలన చాతనైతలేదు

(మొదటి పేజీ తరువాయి)

తన రాక సందర్భంగా నల్లగొండ ప్రజల ఆదరణ చూస్తుంటే.. తాను రైతు ధర్నాకు వచ్చినట్లు లేదని, విజయోత్సవ ర్యాలీకి వచ్చినట్లు ఉందని అన్నారు. కేటీఆర్ ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'ఇవాళ నల్లగొండ పట్టణంలో అడుగుపెట్టగానే మహాత్మాగాంధీ యూనివర్సిటీ దగ్గర మూడు, నాలుగు వందల మంది విద్యార్థులు రోడ్డు మీదికి వచ్చిండ్రు. 'అన్నా కేసీఆర్ పాలనలో మాకు అన్ని వసతులు ఉండేవి. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గొడ్డు కారంతో అన్నం తినే దుస్థితి వచ్చింది. ఒకసారి మీరు మా క్యాంపస్‌కు రావాలె' అన్నరు. తప్పకుండా మధ్యాహ్నం రెండున్నర గంటలకు వస్త అని వాళ్లకు చెప్పి వచ్చిన. అక్కడి నుంచి బయలుదేరి ముందుకు రాంగనే కళ తప్పిన ఐటీ టవర్ కనిపించింది. వెంకట్‌రెడ్డి వచ్చినంక అండ్ల ఎవలన్న ఉన్నరో.. లేకుంటే తాగుబోతుల అడ్డా అయిందోగానీ, మొత్తానికైతే ఐటీ టవర్ కళ తప్పింది' అన్నారు. 'అక్కడి నుంచి కొంచెం ముందుకు రాంగనే.. ఎన్టీఆర్ విగ్రహం నుంచి ఇక్కడి దాకా (రైతు ధర్నా ప్రాంగణం) జనం భారీ సంఖ్యలో కనిపించారు.మళ్లీ భూపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యిండు అనిపించింది. ఒక విజయోత్సవ ఊరేగింపు జరిగినట్లుగా ఉంది. భారీగా ధర్నాకు తరలివచ్చిన నల్లగొండ రైతు బిడ్డలకు నేను కృతజ్ఞతలు తెలుపుతున్నా' అని కేటీఆర్ చెప్పారు.

## ఫార్ములాను అడ్డుకున్న సిఎం రేవంత్

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి28:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫార్ములా ఈ కేసు వ్యవహారంలో సీఎంపై కేసు నమోదు చేయాలని నార్సింగి పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఆర్ఎస్‌పి ఫిర్యాదు చేశారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎష్ నేతలు ఉన్నారు.ఆయన మాట్లాడుతూ.. నేను రాజకీయాల్లో రాకముందు ఐపీఎస్ అధికారిగా, క్రైమ్ బ్రాంచ్ డీసీపీగా, అడిషనల్ డీజీపీగా, వార్ క్రైమ్స్ ఇన్వెస్టిగేటింగ్ అధికారిగా ఐక్యరాజ్యసమితిలో పనిచేశా. రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వల్ల లేని అవినీతిని పేపర్ మీద పెట్టి అనవసరంగా తెలంగాణకు నష్టం చేస్తున్నాడు అని మండిపడ్డారు. కాగా, ఫార్ములా ఈ రేసు కేసులో మాజీ మంత్రి కెటిఆర్.. చట్ట విరుద్ధంగా, ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ కంపెనీకి దాదాపు రూ.53 కోట్లు ట్రాన్స్ ఫర్ చేసినట్లు గుర్తించిన ఏసీబీ ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే.

## నేడు ఇస్రో 'సెంచరీ' ప్రయోగం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి28:** స్వదేశీ పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంపొందించుకుంటూ అత్యుత్తమ అంతరిక్ష సంస్థగా ఎదిగిన ఇస్రో చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమైం ది. ఇస్రో భారత అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయి ని సాధించడానికి సమయం సమీపించింది. భారత అంతరిక్షపరిశోధన సంస్థ ఇస్రో, తన 100వ ప్రయోగాన్ని బు ధవారం చేపట్టనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ఉదయం 6.23 గంటలకు జీఎస్ఎల్వీఎఫ్ 15 రాకెట్ ద్వారా ఎన్వీస్02 అనే శాటిలైట్‌ను ఇస్రో అంతరిక్షం లోకి పంపించనుంది. అయితే ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ మంగళవారం తెల్లవారు జామున 2.52 గంటలకు ప్రారంభమైంది. 27 గంటల పాటు కొనసాగనున్న ఈ కౌంట్‌డౌన్



బుధవారం ఉదయం 6.23 గంటలకు ముగిసిన తర్వాత నింగిలోకి ప్రవేశిస్తుంది. ఇస్రో ఛైర్మన్‌గా జనవరి 13న బాధ్యతలు చేపట్టిన వి. నారాయణన్‌కు ఇది మొదటి మిషన్ కానుంది. ఈ జిఎస్ఎల్వీ ఎఫ్ 15 రాకెట్ ప్రయోగం కోసం ఇప్పటికే దాన్ని షార్ లోని రెండో లాంచ్ ప్యాడ్ వద్దకు తరలించారు.జీఎస్ఎల్వీ సీరీస్‌లో ఈ జీఎస్ఎల్వీఎఫ్ 15 రాకెట్, 17 వది కాగా, దేశీయ క్రయోజెనిక్ కలిగిన 11 వ రాకెట్ కావడం గమనార్హం. ఈ ప్రయోగం ద్వారా ఎల్వీస్ 02 .. ఉపగ్రహాన్ని జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ లోకి ఇస్రో శాస్త్రవేత్తలు ప్రవేశ పెట్టనున్నారు. ఈ ప్రయోగం ద్వారా నావిగేషన్ వ్యవస్థ, నావిక్ మరింత విస్తృతం కానుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ ప్రయోగం కన్నా ముందు చేపట్టిన జిఎస్ఎల్‌విఎఫ్ 12 మిషన్ విజయవంతంగా నేవిగేషన్ శాటిలైట్ ఎన్‌విఎస్01ను మోసుకెళ్ల గలిగింది. దీని తరువాత ఇప్పుడు 50.9 మీటర్ల ఎత్తైన జిఎస్ఎల్‌వి ఎఫ్ 15 శాటిలైట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇది విజయవంతమైతే దేశీయ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' మరింత వేగంగా కచ్చితత్వంతో సేవలు అందించనుందని ఇస్రో వర్గాలు చెబుతున్నాయి,. ఇక ఈ ఎన్వీస్ 02 శాటిలైట్‌ను కర్ణాటక రాజధాని బెంగళూరు లోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో రూపొందించగా, దానికి ఇతర శాటిలైట్ సెంటర్లు సహకరించాయి.

## థియేటర్లకు హైకోర్టు షాక్

**● 16 ఏళ్ల లోపు పిల్లలకు టైమింగ్స్ ● ఉదయం 11 తరవాత..రాత్రి 11 లోపు మాత్రమే అనుమతి**

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి28:** పుష్ప 2' సినిమా ప్రీమియర్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన అనంతరం తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును తెలంగాణ ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుని ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ల ధరలు పెంచుకోవడాలు వంటి వెసులుబాటు ఉండదని స్పష్టంగా ప్రకటించింది. సంక్రాంతికి వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమాకు టికెట్ల ధరను పెంచుకునే వెసులుబాటు కల్పించినా.. కోర్టు కలగజేసుకోవడంతో.. వెంటనే టికెట్ల ధరలను తగ్గించారు. దీంతో చిన్న సినిమాలకు ఏమోగానీ.. భారీ బ్జడెట్‌తో రూపొందే సినిమాలకు మాత్రం అంతే భారీగా ఇబ్బంది నెలకొంది. ఇదిలా ఉంటే.. తాజాగా హైకోర్టు.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు, థియేటర్ సినిమాలకు మరో భారీ షాక్ ఇచ్చింది. ఇకపై థియేటర్స్‌లో పిల్లలు సినిమా చూడాలంటే నిర్దిష్ట సమయంలో మాత్రమే చూడాలనేలా తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఉదయం 11 గంటల్లోపు, రాత్రి 11 గంటల తరువాత 16 ఏళ్లలోపు పిల్లలను సినిమాలకు అనుమతించరాదని థియేటర్లకు హైకోర్టు తెలిపింది. 'గేమ్ ఛేంజర్' మూవీ టిక్కెట్ ధరల పెంపును, అదనపు షోలకు అనుమతించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన 4 పిటిషన్లపై విచారణ చేపట్టగా.. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు గత ఉత్తర్వుల మేరకు బెనిఫిట్ షోకు అనుమతిస్తూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను పునః సమీక్షించి, ఇకపై బెనిఫిట్ షోలకు అనుమతించరాదని నిర్ణయం తీసుకుంటూ జనవరి 11న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రజా ప్రయోజనాలు, ఆరోగ్యం, రక్షణలను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వకూడదనేలా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అలాగే సినిమాటోగ్రఫీ నిబంధనల ప్రకారం ఉదయం 8.40లోపు, అర్ధరాత్రి 1.30 గంటల తర్వాత సినిమాలకు అనుమతించరాదని పేర్కొన్నారు. ముఖ్యంగా మైనర్లను అనుమతించరాదని, లేని పక్షంలో అది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం



చూపుతుందని వివరించారు. ప్రస్తుతం మల్టీప్లెక్స్ థియేటర్లలో చివరి షో అర్ధరాత్రి 1.30 గంటల వరకు నడుస్తుందని, ఇందులో మైనర్ల ప్రవేశానికి ఎలాంటి నియంత్రణలు లేవని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, 'పుష్ప 2' బెనిఫిట్ షో సమయంలో జరిగిన తొక్కిసలాటలో మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడ్డాడని.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని సూచించారు. ఇప్పుడు కోర్టు ఇచ్చిన ఆదేశాలతో సెకండ్ షోలకు 16 సంవత్సరాల లోపు వారి నిషేధాన్ని అమలు చేయటం వల్ల అది కచ్చితంగా వసూళ్లపై ప్రభావం చూపుతుంది. అసలే ఓటీటీలు వచ్చి.. ప్రేక్షకులను థియేటర్లకు రానివ్వకుండా చేస్తుంటే.. ఇప్పుడీ ఆదేశాలు మరింతగా థియేటర్లపై ప్రభావం చూపే అవకాశం అయితే లేకపోలేదు.

## ఫిబ్రవరిలో అమెరికాకు ప్రధాని మోదీ.. వెల్లడించిన ట్రంప్



**తొలి అక్షరం/వాషింగ్టన్,జనవరి28:** ఫిబ్రవరిలో అమెరికా పర్యటనకు ప్రధాని మోడీ వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఆయన వైట్‌హౌస్‌ను సందర్శించనున్నారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటనకు రాబోతున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. వచ్చే నెలలో మోడీ వైట్‌హౌస్‌లో సందర్శించే అవకాశం ఉందని తెలిపారు. ఇద్దరి నేతలు ఫోన్ కాల్ లో సంభాషించారు. ఈ క్రమంలోనే పీఎం మోడీ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో పర్యటన గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఫ్లోరిడా నుంచి జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు తిరిగి వస్తుండగా ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. "సోమవారం నేను భారత ప్రధాని మోడీతో చాలాసేపు మాట్లాడాను. అతను వచ్చే నెలలో, బహుశా ఫిబ్రవరిలో వైట్ హౌస్‌కి రాబోతున్నారు. భారత్‌తో మాకు చాలా మంచి సంబంధాలు ఉన్నాయి' అని ఎయిర్‌ఫోర్స్ వన్‌లో విలేకరులతో ట్రంప్ అన్నారు. కాగా, రెండోసారి ట్రంప్ బాధ్యతల తర్వాత తొలిసారి ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. ప్రెసిడెంట్ ట్రంప్‌తో భేటీ కానున్నారు. ఇక, తొలిసారి అమెరికా ప్రెసిడెంట్ అయిన డొనాల్డ్ ట్రంప్.. భారత పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే.

## అమీన్‌పూర్‌లో రంగంలోకి బుల్డోజర్లు

**● ఆక్రమణలను తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు**



**తొలి అక్షరం/సంగారెడ్డి జిల్లా,జనవరి28:** హైడ్రా మరోసారి పంజా విసిరింది. అమీన్ పూర్‌లో హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగి అక్రమ నిర్మాణాలను కూల్చివేశాయి. ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా అక్రమ నిర్మాణాలపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు అందిన వెంటనే హైడ్రా స్పందిస్తూ... వాటిని కూల్చివేసే పనిలో పడుతోంది. ఆక్రమణదారుల వెన్నులో వణుకుపుట్టేలా చేస్తోంది హైడ్రా. తాజాగా అమీన్ పూర్‌లో మరోసారి కూల్చివేతలు చేపట్టింది హైడ్రా. అమీన్ పూర్ పద్మావతి లేఅవుట్‌లో అక్రమంగా వేసిన ఫెన్సింగ్‌ను మంగళవారం ఉదయం హైడ్రా అధికారులు తొలగించేశారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పెద్ద చెరువు సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను హైడ్రా కూల్చివేసింది. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డికి చెందిన ప్రహరీ గోడను గతంలో అధికారులు కూల్చివేశారు. అయితే తిరిగి మరోసారి అక్కడ ఫెన్సింగ్‌ను నిర్మించారు. దీనిపై ఐలాపూర్ రాజగోపాల్ నగర్, బందంకొమ్ము ప్రాంతాల్లో స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు మరోసారి ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. అమీన్ పూర్ చెరువు కబ్జా చేసి నిర్మించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అక్రమాలపై వచ్చిన పలు ఫిర్యాదుల ఆధారంగా హైడ్రా అధికారులు విచారణ చేపట్టారు. ఆక్రమణ జరిగినట్లు తేలడంతో కూల్చివేతకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. దీంతో వెంటనే హైడ్రా బుల్డోజర్లు అక్కడకు చేరకుని కూల్చివేతలు జరిపాయి. అమీన్ పూర్ పెద్ద చెరువుకు అనుకుని ఉన్న పద్మావతి నగర్ లేఅవుట్ ఆక్రమణకు గురైంది. 193, 194, 323 సర్వే నెంబర్లో 24 ఎకరాల్లో పద్మావతి లే అవుట్ విస్తరించి ఉంది. రాజకీయ పలుకుబడితో లే అవుట్‌ను కబ్జా చేసి చుట్టూ ప్రహరీ నిర్మించారు కబ్జా దారులు. ఏపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కబ్జాకు పాల్పడ్డారని బాధితులు ఆరోపిస్తున్నారు. సుమారుగా 2006 నుంచి ఈ అంశంపై బాధితులు పోరాడుతున్నారు. ఏళ్లుగా స్థానికంగా ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. మొత్తం 294 ప్లాట్స్‌తో పద్మావతి నగర్ లే అవుట్ ఏర్పాటు చేశారు. గత నాలుగు నెలల క్రితం మొదటగా హైడ్రాను బాధితులు ఆశ్రయించారు.గతంలో కూడా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన విషయం తెలిసిందే. అమీన్‌పూర్‌లో అక్రమ నిర్మాణాలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో వెంటనే రంగంలోకి దిగిన హైడ్రా.. వాటిని కూల్చివేసింది. వందనపురి కాలనీ సర్వేనెంబర్ 848లో రోడ్డున ఆక్రమించి నిర్మించిన ఇళ్లును హైడ్రా కూల్చివేసింది. ఇళ్లు నిర్మాణంపై ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన హైడ్రా... అక్కడకు చేరుకుని ఇంటిని ప్రొక్లైనర్ల సహాయంతో నేటమట్టం చేసింది. భారీ బందోబస్తు నడుమ హైడ్రా కూల్చివేతలు చేసింది. హైడ్రా కూల్చివేతలపై వందనపురి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. చాలా కాలంగా అక్రమ ఇళ్ల నిర్మాణంపై పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నో సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధకారులు ఎవరూ పట్టించుకోలేదని.. చివరకు హైడ్రాకు ఫిర్యాదు చేసిన రోజుల వ్యవధిల్లోనే అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరాపై కమిటీ ఏర్పాటు!



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి28:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా విధానంపై సీఎం రేవంత్ ఒక ఉన్నతస్థాయి అధ్యయన కమిటీని నియమించారు. ఈ కమిటీ వారం రోజుల్లోగా తమ అధ్యయనాన్ని పూర్తి చేసి సమగ్ర విధివిధానాలతో నివేదిక అందించాలని ఆదేశించారు.రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్స్ కమిషనర్ శశాంక, టీజీ ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్ తో ఈ కమిటీని నియమించారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా.. గనుల శాఖపై ముఖ్యమంత్రి సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు.రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం ప్రారంభించనున్న నేపథ్యంలో లబ్ధిదారులకు సౌకర్యంగా ఇసుక విధానం ఉండాలన్నారు. రాష్ట్రంలో ఏటేటా నిర్మాణాలు పెరుగుతున్నా ఇసుక నుంచి ప్రభుత్వానికి ఆదాయం ఆశించినంత రావడం లేదని, అదే సమయంలో వినియోగదారులు ఎక్కువ ధరకే ఇసుక కొనుగోలు చేయాల్సి వస్తోందని అన్నారు. వినియోగదారులకు తక్కువ ధరకే ఇసుక దక్కేలా చూడాలని.. అదే సమయంలో ప్రభుత్వానికి ఆదాయం పెరిగేలా చూడాలని సూచించారు. ఇసుక మాఫియాను అరికట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.మేజర్, మైనర్ ఖనిజాల గనులకు వేసిన జరిమానాలు వసూళ్లు కాకపోవడంపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. మేజర్, మైనర్ ఖనిజ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని అధ్యయన కమిటీని సీఎం ఆదేశించారు.

## బీసీ రిజర్వేషన్ 42శాతం పెంచిన తరువాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలి : ఆర్.కృష్ణయ్య

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి28:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, లేకపోతే రాష్ట్రం రణరంగంగా మారుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. బీసీ వ్యతిరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని స్పష్టం చేశారు. రిజర్వేషన్ల పెంపుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్‌లో బీసీ సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శ్రీరామ్ జ్ఞానేశ్వర్‌కు ఆయన నియామక పత్రం అందజేసి మాట్లాడారు. కుల గణన పూర్తయినప్పటికీ రిజర్వేషన్లు పెంచడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, ఎంపీటీస్, జడ్పీటీసీ లలో బీసీలకు 20 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉన్నాయని, వాటిని 42 శాతం పెంచితేనే బీసీలు రాజ కీయంగా అభివృద్ధి సాధిస్తారని అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో కూడా బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని, బీసీలలోని అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కొక్క దానికి వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్‌బీ వేముల రామకృష్ణ, జిల్లపల్లి అంజి, నంద గోపాల్, మట్ట జయంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసిన పాలకుర్తి ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి ఈ సందర్భంగా ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అవకాశాలను పెంపొందించడం, యువతకు ఉపాధి అవకాశాలను సృష్టించడం వంటి అంశాలపై చర్చించారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని మంగళవారం సీఎం వారి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి ని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానం చేశారు. విదేశీ పర్యటనలు ముగించుకొని భారీగా పెట్టుబడులతో హైదరాబాద్ విచ్చేసిన శుభ సందర్భంగా ఎమ్మెల్యేలు సీఎం ను కలిశారు. సీఎంను కలిసిన ఎమ్మెల్యేలలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డితోపాటు స్టేషన్ ఘనపూర్, పరకాల, డోర్నకల్, వర్ధన్నపేట, భూపాలపల్లి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, డా. జాటోత్ రామచంద్రు నాయక్, కే.ఆర్ నాగ రాజు, గండ్ర సత్యనారాయణ తో పాటు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య ఉన్నారు.

## మూడు జ్యోతి లింగాలని దర్శించిన తొర్రూర్ పట్టణానికి చెందిన శివ 41వ రోజు మండల దీక్ష ధరించిన శివ స్వాములు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** మూడు జ్యోతి లింగాలని దర్శించిన మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన శివ 41వ రోజు మండల దీక్ష ధరించిన శివ స్వాములు పూజారి కళ్యాణి సారయ్య అల్లం వెంకన్న పేర్ల హుస్సేన్ అల్లం శ్యామ్ పస్తం ఉప్పయ్య పేర్ల సాయి లు దీక్ష తీసుకొని మహారాష్ట్రలోని పూణే బీమా శంకర్ జ్యోతి లింగం నాసిక్ త్రంబకేశ్వర్ జ్యోతి లింగం ఔరంగాబాద్ గృష్ణేశ్వర్ జ్యోతి లింగం ని దర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.శివయ్య ఆశీస్సులు అందరి మీద ఉండాలని అందరు బాగుండాలని శివ41వ రోజు మండల దీక్ష మాల అధిక సంఖ్యలో వేయాలని భగవంతుని కోరడం జరిగింది

# జాతీయ మాలమహానాడు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడుగా చిట్టిమళ్ళ మహేష్

● **ప్రధాన కార్యదర్శిగా బెజ్జం ప్రేమ్ కుమార్**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** జాతీయ మాలమహానాడు తెలంగాణ రాష్ట్ర మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నియామకం జరిగింది. మంగళవారం మహబూబాబాద్ లో జరిగిన సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి లను నియమించారు. జిల్లా అధ్యక్షులుగా తొర్రూర్ కు చెందిన చిట్టిమళ్ళ మహేష్, ప్రధాన కార్యదర్శి గా కేసముద్రం కు చెందిన బెజ్జం ప్రేమ్ కుమార్ లను నియమించారు. సమావేశం లో సంఘం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ నియామకం చేపట్టడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. మొదటినుండి సంఘంలో చురుకుగా పనిచేస్తున్నందున వారిని అభినందిస్తూ వారికి జిల్లా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. సంఘ భలోపేతం కోసం కృషి చేస్తూ ముందుకెళ్ళాలని నూతన అధ్యక్షుడు మహేష్ కు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ లకు సూచించారు.మిగతా పూర్తి స్థాయి కమిటీని రెడ్రోజుల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిట్టిమల్ల మహేష్,



ప్రధాన కార్యదర్శి బెజ్జం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. తమ పై నమ్మకం తో జిల్లా బాధ్యత లు అప్పగించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ కు జాతీయ కార్యదర్శి అసోద భాస్కర్ లకు,మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తమ నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘ అభివృద్ధి కోసం జాతి ఐక్యత కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా మిత్రులు, శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

## బీఆర్ఎస్వీ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** హైదరాబాద్ బంజారా హిల్స్ లో తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ కారుడు బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా,వేల్పుకొండ వెంకటేష్,ఓ.యూ బీఆర్ఎస్వి నాయకులు ఏల్పుకొండ రామకృష్ణ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంగళవారం మాజీ మంత్రి వర్యులు, పాలకుర్తి అభివృద్ధి ప్రదాత ఎర్రబెల్లి దయాకర్ రావుమరియు రాజ్య సభ సభ్యులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వారి నివాసంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు డా,, వేల్పుకొండ వెంకటేష్, సూరంపల్లి పరుశురాములు, జంగయ్య , మోటపోతుల రమేష్, రాష్ట్ర నాయకులు రత్నాకర్ రెడ్డి,విక్కీ, రాజశేఖర్, సందీప్,ఆదర్శ్, శ్రీఖర్, సుమంత్, కర్ణకర్, సాయి ప్రదీప్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను ప్రారంభించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఆర్థిక స్థిరత్వం పెరుగుతుందన్నారు విత్తనాలు సాగు పద్ధతుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడు సహాయం చేస్తుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి పథకాలు ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,ఏఎంసి డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి,నాయకులు గుండాల నర్సయ్య, తాళ్లపల్లి బిక్షం గౌడ్, నల్లపు రాజు,నల్లమాస సమ్మయ్య, జలీల్,సుదర్శన్, బచ్చలి లక్ష్మణ్, ఇమ్మడి శ్రీనివాస్, వెంకన్న యాదవ్, మల్లారెడ్డి, హేమంత్, వెలుగు మహేశ్వరి, సాగర్, బంధు వెంకన్న, వై. శ్రీనివాస్, గిరిధర్,బానోతు నరేష్, మధు, అనిత, మేఘ్యా నాయక్, రమేష్ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దాం

● **వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట, జనవరి 28:** హలో బీసీ ఛలో హైదరాబాద్ బీసీ విద్యార్థుల సమర శంకరావం సభ ఈ నెల 30వ తేదీన జరిగే వాల్ పోస్టర్లను బీసీ సంక్షేమ సంఘం చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ ఆధ్వర్యంలో మంగళవారం జయముఖి ఇంజనీరింగ్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై విధ్యార్థిని, విద్యార్థుల సమక్షంలో విధ్యార్థి సమర శంఖారావం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజుమెంట్ ఫీజు రియేంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు నర్సంపేట లోని జయముఖి కళాశాలలో విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్లను పత్రికలను ఆవిష్కరించడం జరిగిందన్నారు. జరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వాలు ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లు చెల్లించడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు.విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం ఆడుతుండండం సిగ్గు చేటు అని అన్నారు.ఫీజుల బకాయిలు విడుదల చేయకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఫీజు రియేంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తే జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈనెల 3వ తేదీన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు హలో బీసీ ఛలో హైదరాబాద్ బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జూనియర్, డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం లోని విద్యార్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెన్నూరి రవి ముదిరాజ్, బీసీ సంఘం నియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి, నర్సంపేట మండల ఉపాధ్యక్షులు భేతి భాస్కర్ (విశ్వబంధు), చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ చెన్నారావుపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి కారుపోతుల శ్రీదేవి లతోపాటు జయముఖి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కవులు కళాకారులతో లయన్స్ క్లబ్ భాద్యులు

● **కవులు, కళాకారులకు ఘన సత్కారం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ)జనవరి 28:** తొర్రూర్ పట్టణం లోని ఛాంబర్ అఫ్ కామర్స్ భవనం లో కవులు, కళాకారులకు ఘన సత్కారం చేసారు ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి ఆధ్వర్యంలో మాధవ పెద్ది వాణి పొట్లపల్లి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా సత్కరించామ న్నారు.పిడిజి తమ్మెర లక్ష్మీ నరసింహారావు మాట్లాడుతూ. కవులను కళాకారులను కవులు సేవాతరుణి వారు సత్కారం చేయడం అభినందనీయం అన్నారు. 40ఏళ్ళు గా పట్టణం లో చైతన్య కళా సమాఖ్య ద్వారా అధ్యక్షులుగా మన్నూరు ఉమా సామాజిక నాటక పోటీలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు.కవులు రచయితలను 30 ఏళ్ల క్రితం భావన సాహితీ సేవ చేశామని చెప్పారు. ప్రస్తుతం తొర్రూర్ డివిజన్ ప్రాంతంలో కవి కార్యక్రమంల ప్రయోక్త ఇమ్మడి రాంబాబు పలు సాహితీ, కవి సమ్మేళనంలు ధార్మిక సేవలు నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం ప్రశంసనీయం అని చెప్పారు.అలాగే కళాకారులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, విద్యాసేవలు, వైస్ చైర్మన్గా పట్టణ ప్రజలకు సేవలు అందించడం సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గా మంచి గుర్తింపు పొందడం పట్ల అభినందనలు తెలిపారు, మాటేడు మాజీ సర్పంచ్ చైతన్య కళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి సుంకర నేని పినాక పాణి గ్రామం లో ప్రజా సేవ చేస్తూ కళాకారునిగా గాయకుడు గా, ప్రయోక్త గా గుర్తింపు పొందారని అన్నారు.జనార్దన చార్యులు సంగీతకారునిగా పద్య గాయకుడు గా ప్రత్యేకతను పొందడం ప్రశంస నీయయం అన్నారు. పెదవంగర మండలం విద్యాశాఖ అధికారిగా,విద్యా సేవకుడిగా సామాజిక ఆశు కవిగా బుదారపు శ్రీనివాస్ ప్రత్యేకతను చాటడం ప్రశంసనీయం అన్నారు. తమ్మెర రాధిక నవల, కథా రచయిత మహిళా కవిగా ఎన్నో అవార్డు లు పొందడం అభినందనీయం అన్నారు,ఈ కార్యక్రమం లో చాటర్ ప్రెసిడెంట్ ఎఫ్ డబ్ల్యూ సి డా.వి శారదా మేడం,తమ్మెర రాధిక, ఇమ్మడి రాంబాబు, బుదారపు శ్రీనివాస్, కళాకారులు జి.సురేందర్ రెడ్డి , పినాకపాణి, జనార్ధనా చారీ , మన్నూర్ ఉమా లను లయన్స్ భాద్యులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాతరుణి సభ్యులు సీ డబ్ల్యూ సి చైర్ పర్సన్ డా.ఎస్ నాగవాణి మేడం ,డీ సీ వి శైలజ , పాస్ట్ ప్రెసిడెంట్ పి.రజిత,లయన్ బుదారపు పద్మ లయన్ ఉమ పాల్గొన్నారు.


## ప్రకృతిని రక్షిస్తే ప్రకృతి మనందరిని రక్షిస్తుంది

● **తెలంగాణ మల్టీ జోన్2 ఐజి సీనియర్ ఐపీఎస్ అధికారి వి.సత్యనారాయణ**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి28:** అందరూ ప్రకృతిని రక్షిస్తే ప్రకృతి మనందరిని రక్షిస్తుందనీ తెలంగాణ మల్టీ జోన్2 ఐజి సీనియర్ ఐపీఎస్ అధికారి వి.సత్యనారాయణ అన్నారు.ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ మల్టీ జోన్2 ఐజి సీనియర్ ఐపీఎస్ అధికారి వి.సత్యనారాయణ ని ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర ఉపాధ్యక్షుడు ఆర్.వినోద్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా వారిని కలిసి ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారిని ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అందరూ ప్రకృతి పట్ల ప్రేమ చూపించాలని కోరారు.ఈ ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలన్నీ చూసి భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని అభినందించారు.

## ఐదు జ్యోతి లింగాలని దర్శించిన తొర్రూర్ పట్టణానికి చెందిన శివ 41వ రోజు మండల దీక్ష ధరించిన శివ స్వాములు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జనవరి 28:** ఐదు జ్యోతి లింగాలని దర్శించిన మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన శివ 41వ రోజు మండల దీక్ష ధరించిన శివ స్వాములు తూర్పాటి శివగోపాల్ నర్కుటి జంప నర్కుటి బద్రి నర్కుటి సాయి ప్రకాష్ భూతం సాయి తూర్పాటి జీవా లు దీక్ష తీసుకొని మహారాష్ట్రలోని భీమా శంకర్ జ్యోతి లింగం త్రంభకేశ్వర్ జ్యోతి లింగం ఉజ్జయిని జ్యోతి లింగం మాంకటేశ్వర్ జ్యోతి లింగం ఓంకారేశ్వర్ జ్యోతి లింగం ని దర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పరమేశ్వరినీ కృప ఎక్కడ ఉన్నా మన బేడ (బుడగ) జంగాల మీద ఆయన ఆశీస్సులు ఉండాలని భగవంతుని కోరడం జరిగింది

# పోలీసు వారి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ






**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 28:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం రోజు దంతాలపల్లి పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ ను ధరించి బైక్ ర్యాలీ లో పాల్గొన్న మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల యువత మరియు ప్రజలు.ర్యాలీ అనంతరం ఎస్సై పిల్లల రాజు మాట్లాడుతూ బైక్ పై ప్రయాణించేప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అది మన విధి బాధ్యత అని తెలిపినారు.యాక్సిడెంట్ అయిన సందర్భంలో తలకు దెబ్బ తగలకుండా కాపాడుకోవాలంటే హెల్మెట్ విధిగా ధరించాలని లేకపోతే తలకు దెబ్బ తాకడం వల్ల ఎక్కువ ప్రమాదం జరిగి, ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నది. కావున తమ భార్య పిల్లల్ని ,తన కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని బైక్ మీద ప్రయాణించేప్పుడూ విధిగా, తమ బాధ్యతగా హెల్మెట్ ధరించాలని తెలిపినారు. అలాగే హెల్మెట్ ధరించి ప్రయాణించేటువంటి వాహనదారులకు గులాబీ పువ్వు మరియు చాక్లెట్స్ అందజేసినారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంకటేశ్వర్లు నరసయ్య చెన్నయ్య, రాజు, వెంకన్న, మహేష్, సురేష్, లోకేష్, గణేష్, శంకర్, శ్యామ్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

- కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సురబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో



**తొలి అక్షరం/మరిపెడ జనవరి 28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ చొరవతో గుండెపుడి గ్రామనికి దాదాపుగా నాలుగు లక్షల రూపాయల సీఎం ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం జరిగింది వాటిని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి అన్నారు కష్ట సమయాల్లో ఈ పైసలు పేద ప్రజలకి చాలా ఉపయోగపడతాయి అన్నారు కాంగ్రెస్ పార్టీ వినూత్నంగా ప్రారంభించిన నాలుగు పథకాలు త్వరలోనే అమలవుతాయి ప్రజలు ఎటువంటి అనుమానాలకు తావు ఇవ్వాల్సిన పనిలేదు అన్నారు లబ్ధిదారులు అయినటువంటి పెద్దపులి బికర్యా. దుబాగ్ శ్రీను బోడ పట్ల లింగన్న. మంద సక్కులు. బింగి సుహాసిని. రేఖ శ్రీనివాస్ బై రోజు బ్రహ్మాచారి లకి చెక్కులు అందచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరబోయిన ఉప్పలయ్య. రేఖ శ్రీనివాస్. పులుసు మల్లేష్.పెద్దపులి శ్రీను. పులుసు మల్లేశం ఓర ఉప్పలయ్య. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు. రేఖ ప్రవీణ్ కుమార్. బోడపట్ల ఏక సామి బైరోజ్ నాగేంద్ర చారి పులుసు మహేష్ సురబోయిన వెంకటేష్ బోడపట్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు మెమోరాండం అందజేత

- మెమో నెంబర్ జి2/257/2019 వెంటనే రద్దు చేయాలి
- జీపీఏ, ఏ జీపీఏ ప్లాట్లను రిజిస్ట్రేషన్ లు చేయాలి
- షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి28:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్టంలో గ్రామపంచాయతీ లే అవుట్లను రిజిస్ట్రేషన్ చేయకుండా నిలుపుదల చేసిన మెమో నెంబర్ జి2/257/2019 రద్దు మరియు గ్రామపంచాయతీ వెంచర్ లలో గల జీపీఏ, ఏజీపీఏ లను రిజిస్ట్రేషన్ లు చేయాలనీ షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ) అధ్యర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆదేశాలమేరకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ వారు గ్రామపంచాయతీ లే అవుట్లను రిజిస్ట్రేషన్ లు చేయవద్దని మెమో జారీ చేశారని అన్నారు.అప్పటినుండి జీపిఏ, ఏ జీపీఏ లు రిజిస్ట్రేషన్ లు అవ్వడం లేదని తెలిపారు. తరువాత కోర్టు రిజిస్ట్రేషన్ లు చేసుకోవచ్చని ఆర్డర్ ఇచ్చిందని కొన్ని రోజులు రిజిస్ట్రేషన్ లు జరిగాయాని మళ్ళీ కోర్టు ఆర్డర్ లను బేఖాతారు చేస్తూ రిజిస్ట్రేషన్ లు చేయవద్దని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.దీనివల్ల మధ్యతరగతి ప్రజలు, పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఒకప్పుడు రాష్ట్ర రెవిన్యూలో రిజిస్ట్రేషన్ శాఖ రెండవ స్థానం లో ఉండేదనీ ఇప్పుడు ఏ స్థానం లో ఉందో అందరికి తెలుసన్నారు. ఫరూక్ నగర్ రిజిస్ట్రేషన్ శాఖ లో సంవత్సరానికి 20 నుండి 30 వేలు రిజిస్ట్రేషన్ లు జరిగేవని ఇప్పుడు అందులో సగం కూడా జరగట్లేదని తెలిపారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశం పై ద్రుష్టి పెట్టి వెంటనే మెమో నెంబర్ జి2/257/2019 ను వెంటనే రద్దు చేయాలనీ అలాగే జీపీఏలు, ఏ జీపీఏ ల ప్లాట్లు రిజిస్ట్రేషన్ లు అయ్యేవిదంగా చూడాలని అన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ అంశం ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకెలు తానని తెలిపారు. మెమోరాండం సమర్పించిన వారిలో షాద్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్ (రాజు గౌడ్ ), ఉపాధ్యక్షులు కబీర్ అహ్మద్, జెనరల్ సెక్రటరీ మంచిరేవుల అశోక్,సతీష్, ఎం డి. అజమత్, ప్రభాకర్ చారి, దాస రమేష్, గిరిబాబు, అబ్దుల్లా, రాజశేఖర్, శానవాజ్, షఫీ, సురేష్ గుప్తా, యమహా శ్రీను, శంకర్ రాథోడ్, ఖాలీద్ ఖాన్, పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందించాలి

- నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యకుడు చెల్లమల్ల కిరణ్
- జిల్లా నాయకులు పంతం విజయేందర్
- దంతాలపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న




**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 28:** డోర్నకల్ నియోజక వర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో సముచిత స్థానం కల్పించి న్యాయం చేయాలని డోర్నకల్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చెల మల్ల కిరణ్,ప్రింట్ మీడియా జిల్లా నాయకులు పంతం విజయేందర్ డిమాండ్ చేసారు.దంతాలపల్లి మండల కేంద్రంలో అనపర్తి వీరన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టుల అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల స్థితి గతులు మారడం లేదని పేర్కొన్నారు.ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ స్పందించి వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా చొరవ చూపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టునాయకులు వెంకట్ రెడ్డి,సురేందర్,ప్రభాకర్ శ్రీనాథ్,విజయ్,సృజాన్,సతీష్,నాగరాజు,వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యార్థి దశలోనే విద్యలో రాణించాలి: ఎస్సై సురేష్




**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 28:** మండలంలోనిపెద్దనాగరం హై స్కూల్ లో అవేర్నెస్ ప్రోగ్రాం పె స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నశిఖారాలకుచేరుకోవాలని విద్యార్థులు భవిష్యత్ కు బాటలు వేసేందుకు ఉపయేగపడే విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు విద్యార్థులు కు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తున్నట్లు చెప్పారు విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తు గురించి వివరించారు. తాత్కాలిక ఆనందాలకు, ఆకర్షణకు గురికాకుండా జీవితాంతం ఉపయోగపడే వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి కష్టపడాలని తెలిపారు.ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా పాత్ర ఎక్కువ ఉందని వీటికి విద్యార్థులు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి జీవితంలో స్థిరపడే విధంగా మేధాశక్తిని ఉపయోగించాలన్నారు. క్రమశిక్షణతో ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు అని విద్యార్థులకు సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంఈఓ రామ్మోహన్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరంలో పాల్గొన్న డాక్టర్ మమత





**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పలరావుపేట గోపాలమిత్ర సెంటర్ పరిధిలోని గుండ్రపల్లి గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మండల పశు వైద్య అధికారి డాక్టర్ మమత ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ అందుబాటులో ఉన్నదని, దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని, కోరడం జరిగింది. ఈ శిబిరంలో 89 పశువులు రాగా 38 పశువులు 26 దూడలకు నట్టల నివారణ మందులు 6 పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 5 పాడి పశువులకు చూడి పరీక్షలు 13 పశువులకు సాధారణ చికిత్సలు జరిపించడం జరిగింది. తనంతరం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు స్థానిక గోపాలమిత్ర వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మండల పశు వైద్యాధికారి డాక్టర్ మమత వారి చేతుల మీదుగా పశువుల బోన్ సమీపంలోని బొడ్రాయి వద్ద భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే ఉసిరి మొక్కను నాటించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మమత సమ్మయ్య సేవలను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కరిమిల్ల రఘువీర్ దీక్షకుంట గోపాలమిత్ర రావుల రాజు, పశుమిత్రలు చిన్ని ,శారద రైతులు దేశనేని సుదర్శన్ రావు,ఎర్రబెల్లి కృష్ణారావు మనబోతుల వీరారెడ్డి, ఇటికాల భరత్, ఉడతల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న రంజిత్ రెడ్డి



**తొలిఅక్షరం/నెక్కొండ, జనవరి 28:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నక్కలగుట్ట తండ గ్రామంలోని దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేసి దుర్గమ్మ తల్లిని దర్శించుకున్న పీసీసీ సభ్యులు సోటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, చల్లా శ్రీపాల్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, వనం ఏకాంతం,ఎన్ ఎస్ యు ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, బానోత్ శ్రీకాంత్ నక్కలగుట్ట తండా అధ్యక్షుడు రవి, కుర్ర శ్రీను, వీరు నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 28:** దంతాలపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ పంతం విజయేందర్ ఆధ్వర్యంలో 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా వ్యవహరించేవి పత్రికలని అన్నారు.సూర్య దినపత్రిక పాఠకులకు ప్రజలకు నూతనసంత్సరా శుభాకాంక్షల తెలియజేశారు. జర్నలిస్ట్ యునియన్ నాయకులు పంతం సురేందర్,అనపర్తి వీరన్న, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, నర్సయ్య,కానిస్టేబుల్ వెంకన్న,రాజు, సురేష్,షెఫీ,శ ంకర్, లోకేష్, శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండ సురేఖను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/నరసింహులపేట జనవరి 28:** ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ఆదేశాల మేరకు నరసింహుల పేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ఆధ్వర్యంలో నరసింహుల పేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటీ గురించి మంగళవారం వరంగల్లో అ టవి శాఖదేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలోనాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి. పిఏ సిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి. వేముల విజయపాల్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ ఎస్‌కే షఫీకి వీడుకోలు సమావేశం

- శాలువాలతో సత్కారం చేసిన ఎస్సై రాజు, తోటి సిబ్బంది



**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 28:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎస్ కే . షఫీ, వరంగల్ కమిషనరేట్ కి ట్రాన్స్ఫర్ అయినందున అతనికి వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసి శాలువాలతో సత్కారం చేసిన దంతాలపల్లి ఎస్ఐ పిల్లల రాజు, మరియు తోటి కానిస్టేబుల్స్,సిబ్బంది.

# కాచివాని సింగారంలో రోడ్డు ప్రమాదం

- ట్యూషన్‌కి వెళ్లి వస్తూ పదో తరగతి విద్యార్థి మృతి

**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, జనవరి 28** ట్యూషన్ కి వెళ్లి వస్తూ పదో తరగతి విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కాచి వాని సింగారంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేజస్ చౌదరి (14) ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నామన్నారు.



## త్వరలో సవర్ లచ్చమ్మ నూతన గుడి ఆవిష్కరణ

- ముఖ్యఅతిథిగా గుడిపూడి నవీన్ రావు
- మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఎస్సీ కాలనీ వాసులు



**తొలి అక్షరం/మరిపెడ జనవరి 28:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మార్చ్ 16 వా తారీకున జరగబోయే సవార్ లచ్చమ్మ (స్వర్ణ లక్ష్మి ) అమ్మ వారి నూతన గుడి ఆవిష్కరణ పండుగ సందర్భంగా ముఖ్యఅతిథిగా మహబూబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్ నీ కలిసి పండుగ వివరాలు తెలియచేయడం అలాగే వారిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్లకొండ బాబు గారు, రాంపొంగు యశ్వంత్, వెంకన్న, వీరన్న, మాల్సూర్, ప్రసాద్, రాజశేఖర్, జై దుర్గయ్య, ఈశ్వర్, ముత్తయ్య, వెంకటేష్, వెంకన్న, రాములు, మల్లయ్య, గని, యల్లయ్య, బాలరాజు, వెంకన్న, గౌతమ్, రవివర్మ, ఉప్పలయ్య, మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలి

- తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరణ
- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మండల విద్యాధికారి మనోహర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి28:** రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలంలో టియుటిఎఫ్ తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రూపొందించిన క్యాలెండర్ ను ఫరూక్నగర్ మండల విద్యాధికారి మనోహర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం, టియుటిఎఫ్ డైరీ ని అందించడం జరిగింది. వారితో పాటు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మునీర్ పాషా, జిల్లా కన్వీనర్ మరియు ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు అంతారం సుదర్శన్ మరియు కార్యదర్శి మనీల, ఉపాధ్యక్షులు విజయలక్ష్మి పాల్గొన్నారు. విద్యాధికారి మనోహర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలని అన్నారు . అదేవిధంగా తన పరిధిలో ఏమైనా సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు . ఈ కార్యక్రమంలో టి యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే. నారాయణ కొందుర్గు మండల నాయకులు దేవేందర్ రెడ్డి , నరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు భారతి, మాధవి, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, మీనా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి 11.00 లక్షల భారీ విరాళం

- విరాళం అందించిన సౌత్ గ్లాస్ యజమాని శైలేష్ కుమార్

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి28:** షాద్ నగర్ పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపుతో పలువురు దాతలు స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫరూఖ్ నగర్ మండలం చింత గూడ గ్రామంలోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యజమాని శైలేష్ కుమార్ అగర్వాల్నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ కళాశాలకు 11 లక్షల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధి కై సహకరిస్తున్న దాతల సహకారం మరువలేనిది అని పేర్కొన్నారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ను అందించడం కోసం తన వంతు ప్రయత్నంగా జూనియర్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టానని పేర్కొన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్యానికి పెద్ద పీట అని వేస్తానని తెలిపారు. అనంతరం శైలేష్ కుమార్ అగర్వాల్ ను సన్మానించారు. కార్యక్రమంలో అగ్గనూర్ బస్వం, శ్రీకాంత్ రెడ్డి, సాదిక్ , శేఖర్ గౌడ్, గిరి గౌడ్ తుపాకుల శేఖర్, శ్రీహరి, సీతారాములు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రమాణాలపై ర్యాలీ

- వాహనం వేగం తగ్గించండి భద్రంగా ఇంటికి చేరండి
- వాహనం నడిపేటప్పుడు హెల్మెట్లు ధరించండి మీ కుటుంబానికి అండగా నిలవండి
- రోడ్డు రవాణా భద్రత పాటించడమే వాహనాలు నడిపే ప్రతి ఒక్కరి బాధ్యత
- అతివేగం ఆరోగ్యానికి హానికరం
- రోడ్డు భద్రత ర్యాలీలో పాల్గొన్నఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రవాణా శాఖ కమిషనర్ సదానంద గౌడ్
- హెల్మెట్లు ధరించండి ప్రమాదాల భారీ నుంచి కాపాడుకోండి
- షాద్ నగర్ ఉప రవాణా శాఖ అధికారి వాసు యాదవ్






**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి28:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత ర్యాలీ 200 బైకులతో నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలను చిన్నతనం నుంచి పాఠ్యాంశాలలో చేర్చి విద్యార్థులకు చిన్నతనం నుండే రోడ్డు భద్రత నియమాలు వంటపట్టే విధంగా పాఠ్యాంశాలను ఆచరణలోనికి తీసుకురావాలని, అవసరమైతే ఈ విషయంపై సమయం వచ్చినప్పుడు అసెంబ్లీలో కూడా చర్చిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా షాద్ నగర్ పట్టణంలో జరిగిన హెల్మెట్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రవాణా శాఖ కమిషనర్ సదానంద్ గౌడ్,షాద్ నగర్ ఏసిపి.రంగస్వామి,పట్టణ ఉప రవాణా అధికారి వాసు యాదవ్,సీఐ. విజయ్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ నాయక్, పోలీస్ సిబ్బందితో కలిసి హెల్మెట్ ర్యాలిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మితిమీరిన వేగం వల్ల యువతలో ప్రాణ నష్టం కలుగుతుందని, పరిమిత వేగమే ప్రాణానికి హద్దు అని తెలుపుతూ, తల్లిదండ్రులు చిన్నతనం నుంచే తమ పిల్లలను అల్లారు ముద్దుగా పెంచుతూ ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ప్రయత్నం చేస్తుంటే, కొంతమంది యువకులు చెడు వ్యసనాల వలన, చెడు దారుల్లో ప్రయాణిస్తూ, మద్యం సేవించి మితిమీరిన వేగంతో రోడ్లపై వేగంగా ప్రయాణిస్తూ తమ ప్రాణాల పైకి తెచ్చుకోవడమే కాకుండా, ఎదుటివారి ప్రాణాలు కూడా పోయే విధంగా చెలగాటమాడుతున్నారని, ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే చిన్నతనం నుంచి రోడ్డు భద్రత నియమాలను పాఠ్యాంశంలో చేర్చి వారికి రోడ్డు భద్రత నియమాలు ఒంటపట్టే విధంగా నేర్పించాలని అన్నారు. మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల వాహనాలు నడపవద్దని, మితిమీరిన వేగాన్ని వదిలివేయాలని, తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, కార్లు జీప్ లో నడిపే వంటి వారు తప్పకుండా సీటు బెల్టు ధరించాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని, ఒక కుటుంబ పెద్దను కోల్పోతే ఆ కుటుంబం ఎంత నష్టపోతుందో మనం విలువ కట్టలేమని అన్నారు. మన ప్రాణాలు మనకు ముఖ్యం కావున మన కుటుంబ సంక్షేమ లక్ష్యంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహిస్తున్న అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ర్యాలీ సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ సదానంద గౌడ్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ప్రజలందరికీ రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమం జరుగుతుందని, ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించి ప్రయాణంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రయాణం సాఫీగా జరిగే విధంగా, మితిమీరిన వేగంతో కాకుండా పరిమితమైన వేగంతోనే వాహనాలను నడపాలని, వేగమును నివారించి హెల్మెట్లను ధరించి తమ తమ ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవాలని అన్నారు. ఉప రవాణా శాఖ అధికారి వాసు మాట్లాడుతూ రోడ్డు భద్రత, మరియు రోడ్డుపై జరిగే ప్రమాదాలను నివారించడానికి హెల్మెట్లను కచ్చితంగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులందరూ సీటు బెల్టులు కచ్చితంగా పెట్టుకోవాలని వాహనదారుల జీవితాలతో పాటు వారి కుటుంబ క్షేమం కూడా ముఖ్యం కాబట్టి రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఖచ్చితమైన నియమాలను పాటించాలని అందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసుల సిబ్బంది, పలువురు వాహనదారులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టు ఐడి కార్డ్స్ పంపిణీ

- చింతల సురేష్ మానస దంపతులు
- దాట్ల ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు షేక్ పాషా

**తొలి అక్షరం/దంతాలపల్లి జనవరి 28:** మంగళవారం రోజు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు టీచర్స్ ఆధ్వర్యంలో టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మానస,ఆర్థిక సహకారంతో దంతాలపల్లి మండలంలోని దాట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై బెల్టు ఐడి కార్డ్స్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దాట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ పాషా మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో బలహీన వర్గాల విద్యార్థులు విద్య అభ్యసిస్తారని, వారికి టీచర్స్ క్లబ్ వారు చేయూత అందించడం అభినందనీయమన్నారు. క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మానస గారి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు టై బెల్టు, ఐడి కార్డ్స్ ఇంగ్లీష్ సబ్జెక్టుకి సంబంధించిన మెటీరియల్ పండ్ల పంపిణీ కార్యక్రమం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఉపాధ్యాయురాలు జి అనిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, దాతలు సహకరించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే



విద్యార్థులను చేర్పించాలని, దాట్ల పాఠశాలకు స్వంత ఖర్చుతో చింతల సురేష్ మానస విద్యార్థులకు టై , బెల్టు, ఐడి కార్డ్స్ ఇంగ్లీష్ సబ్జెక్ట్ కి సంబంధించిన మెటీరియల్ మరియు పాఠశాలకు కుర్చీలు పంపిణీ చేయడం, ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కొరత తీర్చేందుకు టీచర్స్ క్లబ్ కృషి చేస్తుందని, విద్యార్థులు దాతలు అందించిన మెటీరియల్ సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాట్ల ఉపాధ్యాయులు రవీందర్, కవిత, అపర్ణ మాట్లాడుతూ టీచర్స్ లయన్స్ క్లబ్ వారు మా పాఠశాలను గుర్తించి మా పాఠశాల పిల్లలకు టై, బెల్టు మెటీరియల్ అందించడం పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి వేలిదే



సురేష్ కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చార్టర్ ప్రెసిడెంట్ సూరం ఉపేందర్ రెడ్డి, క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు చింతారామయ్య తోట రమేష్ ఇల్లందుల శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు రవీందర్ అనిత అపర్ణ పాష, స్కావెంజర్ ఉమా పాల్గొన్నారు.


## మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణిని కలిసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 28:** మంగళవారం కేసముద్రం నూతన మున్సిపాలిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రసన్న రాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాల్వతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినరు మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావులి పిసిసి సభ్యులు దశ్రు నాయక్ ప్రాంతీయ అథారిటీ సభ్యులు రావుల మురళి మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్నలి మాజీ ఎంపీపీ కదిరే సురేందర్ డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వసంత రావు, ఓలం రమేష్,ఎండీ అయిబ్ ఖాన్, బనిశెట్టి వెంకటేష్ ,ఓలం మురళి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,కళ్లెం శ్రీనివాస్,సమ సుధాకర్,ఎండీ తాజోద్దీన్,తరాల సుధాకర్, ఎలేందర్, ఎండీ రషీద్ ఖాన్,ఎండీ నయిూం, ఎండీ నవాజ్,ప్రభు, అల్లం నిరంజన్,దాస్యం లక్ష్మణ్,సామల నరసయ్య,తోట సుధాకర్,రాము,ఉప్పల్య, శేఖర్ రెడ్డి,కుమార్,రామచందర్, తోట అఖిల్, ఎండి సమీర్, హరి కృష్ణ,అభి,పని, ఎండి నూరొద్దిన్, కాంగ్రెస్ నాయకులు,తదితరులు ఉన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

- ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేసుకుంటారు: సిఐ సర్వయ్య



**తొలి అక్షరం/కేసముద్రం జనవరి 28:** మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం లోని విద్యార్థిని విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో కెరీర్ గార్డెన్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం పేద విద్యార్థులకు వరం లాంటిదని ఇలాంటి ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి వెతుకుతారని పదవ తరగతి తర్వాత విద్యార్థులకు చదువుకోవడం కోసం అనేక మార్గాలు ఉన్నాయని, విద్యార్థులు ఎవరైతే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారో వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, విద్యార్థులు వారి జీవితాలను బంగారం ఏం చేసుకోవాలని పేర్కొన్నారు, ఇంకా ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజుగారు ప్రోహిభిషనరీ అధికారి కోటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజు, గంగుల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది



